ఆంధ్రజ్యోతి

andhrajyothy.com

శనివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 43.6 ׀ కనిష్ఠం 31.2

కామారెడ్డి
జిల్లా వార్తలు

3

ఆదివారం 2 జూన్ 2024

రేపటి నుంచి పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు

కామారెడ్డి టౌన్, జూన్ 1: జిల్లాలో పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 3 నుంచి 13 వరకు నిర్వహించనున్నట్లు డీఈవో రాజు తెలిపారు. ఇందుకు గాను బాన్సువాడలో 1, కామారెడ్డిలో 1 పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. మొత్తం 869 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని వివరించారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు పరీక్ష ఉంటుందని పాఠశాల నుంచి హాల్‌టికెట్ పొందలేని విద్యార్థులు డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. బీఎస్ ఈ.తెలంగాణ.జీవోవి.ఇన్ అనే అధికారిక వెబ్‌సైట్ నుంచి హాల్ టికెట్స్ డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు.



కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం ఆరబెట్టిన రైతులు

ముగిసిన ధాన్యం కొనుగోళ్లు

- జిల్లాలో 3.12 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు
- మరో 10 వేల టన్నుల ధాన్యం వచ్చే అవకాశం
- ఇప్పటికే 336 కొనుగోలు కేంద్రాల మూసివేత
- రూ.688 కోట్ల విలువ చేసే ధాన్యం కొనుగోళ్లు
- ఇందులో 94 శాతం మంది రైతులకు రూ.644కోట్లు ఖాతాలో జమ

కామారెడ్డి, జూన్ 1(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఓ వైపు ఎన్నికల వేడి కొనసాగుతుండగా మరోవైపు ధాన్యం కొనుగోళ్లు ప్రశాంతంగా సాగుతూ వచ్చింది. గత రెండు నెలల పాటు జిల్లాలోని గ్రామ గ్రామానా ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతున్నప్పటికీ ధాన్యం కొనుగోళ్లు మాత్రం ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు దాదాపు ముగిసినట్లు సంబంధిత శాఖాధికారులు చెబుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ఈ యాసంగి సీజన్‌లో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే ఈ సీజన్‌లో వరికి మంచి డిమాండ్ ఉండడంతో ప్రైవేట్ వ్యాపారులు ఎక్కువ ధరకే కొనుగోలు చేస్తుండడంతో రైతులు బహిరంగ మార్కెట్‌లో విక్రయించారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ రైతులు కేంద్రాల్లోనూ విక్రయించారు. ఇలా జిల్లా వ్యాప్తంగా 54,353 మంది రైతుల నుంచి 3.12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. మరో 10వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి.

3.12లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు

జిల్లాలోని యాసంగి సీజన్‌లో ధాన్యం కొనుగోళ్ల కోసం 350 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ సీజన్‌లో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. గత రెండు నెలలుగా ధాన్యం కొనుగోళ్లు చేపడుతూ వస్తున్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 54,353 మంది రైతుల నుంచి 3,12,491 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. కామారెడ్డి డివిజన్ పరిధిలో 86,682 మెట్రిక్ టన్నులు, ఎల్లారెడ్డిలో 1,23,956 మెట్రిక్ టన్నులు, బాన్సువాడలో 35,195 మెట్రిక్ టన్నులు, జుక్కల్‌లో 66,657 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ధాన్యం కొనుగోలు దాదాపు పూర్తి కావస్తున్నాయి. ఇప్పటికే 336 కొనుగోలు కేంద్రాలను మూసివేశారు.

రూ.644కోట్ల విలువ చేసే ధాన్యం సేకరణ

జిల్లా వ్యాప్తంగా 55,353 మంది రైతుల నుంచి 3.12 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేపట్టారు. దీని విలువ మొత్తం రూ.688 కోట్లు ఇందులో 2,92,519 మెట్రిక్ టన్నుల సంబంధించి రైతుల ఖాతాల్లో రూ.644 కోట్ల ధాన్యం డబ్బులను జమ చేశారు. అంటే 94 శాతం ధాన్యం డబ్బులు పూర్తయ్యాయి. మిగతా 6 శాతం ధాన్యం డబ్బులను చెల్లింపుల కోసం రైతుల వివరాల నమోదు చేపడుతున్నారు. ఈ వారం రోజుల్లో ధాన్యం డబ్బుల చెల్లింపులు సైతం పూర్తి చేస్తామని అధికారులు చెబుతున్నారు.





విద్యుత్ దీపాలతో ముస్తాబైన కలెక్టరేట్

నేడు రాష్ట్ర అవతరణ దినోత్సవం


- అమరవీరుల స్థూపం వద్దనే ఘనంగా నివాళ్లు
- కలెక్టరేట్ ఆవరణలో దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు

కామారెడ్డి టౌన్, జూన్ 1: తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాలు ఆదివారం సాదాసీదాగా జరగనున్నాయి. ఈ సారి ఎన్నికలకోడ్ కారణంగా ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం లేదు. ప్రతీ సంవత్సరం ఇందిరా గాంధీ స్టేడియంలో ఎంతో హంగు ఆర్బాటాల మధ్య ఆవిర్భావ ఉత్సవాలను నిర్వహించేవారు. ఎన్నికల కోడ్ ఉండడంతో ఉత్సవాలను కుదించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని హౌజింగ్ బోర్డు సమీపంలో ఉన్న అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళులు అర్పించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించిన అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు హాజరవుతారు. కలెక్టరేట్‌ను ఆవిర్భావ వేడుకలకు ముస్తాబు చేస్తున్నారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ జాతీయ పతాకావిష్కరణ చేస్తారు. మున్సిపల్ కార్యాలయంతో పాటు ఆర్డీవో కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయాలతో పాటు వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల ఎదుట జెండాలను ఆవిష్కరించనున్నారు.



హౌజింగ్ బోర్డు కాలనీలో అమరవీరుల స్థూపం

కౌంట్‌డౌన్ షురూ!



పటాన్‌చెరు మండలం రుద్రారంలోని గీతం యూనివర్సిటీ



అధికారులకు శిక్షణ ఇస్తున్న ఎన్నికల రిటర్నింగ్ అధికారి క్రాంతి వల్లూరు (ఫైల్)

- ఓట్ల లెక్కింపునకు మొదలైన కౌంట్‌డౌన్
- నిరీక్షణకు త్వరలో తెర
- జహీరాబాద్ పార్లమెంట్ ఓట్ల లెక్కింపు గీతం యూనివర్సిటీలో
- ఒక్కో గదిలో ఒక్కో అసెంబ్లీ సెగ్మెంట్ ఓట్ల లెక్కింపు
- కౌంటింగ్‌కు సిద్ధమైన యంత్రాంగం
- ఉదయం 8 గంటలకు మొదలు కానున్న ఓట్ల లెక్కింపు
- 10 గంటల తర్వాత తొలి రౌండ్ ఫలితం వెల్లడి
- తొలుత పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడ్డి), జూన్ 1 : జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఓట్ల లెక్కింపునకు జిల్లా ఎన్నికల యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. పోలింగ్ జరిగిన నాటి నుంచి ఫలితం కోసం 27 రోజుల నిరీక్షణకు ఇక త్వరలోనే తెర పడనున్నది. మే 13న జరిగిన ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో 16,41,410 మంది ఓటర్లకు గానూ 74.63 శాతం మేర 12,25,049 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్, అందోల్, నారాయణఖేడ్ అసెంబ్లీ సెగ్మెంట్లతో పాటు కామారెడ్డి జిల్లా పరిధిలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్, బాన్సువాడ అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి ఆయా సెగ్మెంట్లలో పోలైన ఈవీఎంలను పటాన్‌చెరు మండలం రుద్రారంలోని గీతం యూనివర్సిటీలో సాయుధ పోలీసుల పహారాలో భద్రపరిచారు. ఈవీఎంలను భద్రపరిచిన కారణంగా యూనివర్సిటీ చుట్టూ పోలీసు బలగాలను కాపలా ఉంచారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్, ఎన్నికల పరిశీలకులతో పాటు ఇతర అధికారులు తరచూ పరిశీలిస్తూనే ఉన్నారు. రాష్ట్ర ఎన్నికల అదనపు కమిషనర్ లోకేష్ కుమార్ కూడా గీతం యూనివర్సిటీని సందర్శించి భద్రపరిచిన ఈవీఎంలను పరిశీలించారు. ఓట్ల లెక్కింపునకు తీసుకుంటున్న చర్యల గురించి జిల్లా ఎన్నికల అధికారులతో చర్చించారు.

4వ తేదీ ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రారంభం

జూన్ 4వ తేదీ ఉదయం 8 గంటలకు జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు మొదలుకానున్నది. ఇందులో గీతం యూనివర్సిటీలో ఒక్కో అసెంబ్లీ సెగ్మెంట్‌కు ఒక్కో గదిని ఎంపిక చేశారు. ఓట్ల లెక్కింపునకు ప్రతీ అసెంబ్లీ సెగ్మెంట్‌కు 14 టేబుళ్ల చొప్పున ఏర్పాటు చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాలను బట్టి ఓట్ల లెక్కింపునకు రౌండ్లను నిర్ణయించారు.

కౌంటింగ్‌కు 326 మంది

ఓట్ల లెక్కింపునకు నియమించిన 326 మందికి జిల్లా ఎన్నికల అధికారులు రెండు రోజుల పాటు శిక్షణ ఇచ్చారు. ఓట్ల లెక్కింపునకు ప్రతీ టేబుల్ వద్ద ఒక కౌంటింగ్ సూపర్‌వైజర్, ఒక కౌంటింగ్ అసిస్టెంట్, ఒక మైక్రో అబ్జర్వర్ ఉండి లెక్కింపును పకడ్బందీగా నిర్వహించనున్నారు.

పూర్తి ఫలితం రాత్రికే..

ఈ నియోజకవర్గ ఫలితం వెల్లడి కావాలంటే ఆ రోజు రాత్రి కావాల్సిందేనని అధికార వర్గాలు తెలిపాయి. నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో పోలైన ఓట్లను 19 నుంచి 23 రౌండ్లలో లెక్కింపు పూర్తి చేయాలి. సెగ్మెంట్ల వారీగా ప్రతీ రౌండ్‌లో వచ్చే ఫలితాలను నియోజకవర్గ స్థాయిలో లెక్కించి ప్రకటించాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ పూర్తి కావాలంటే జూన్ 4వ తేదీ రాత్రి కావచ్చని అధికార వర్గాలు తెలిపాయి.

ఫామ్‌పాండ్ ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చు

కలెక్టర్ జితేష్ వి.పాటిల్



రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ జితేష్ వి. పాటిల్

కామారెడ్డి టౌన్, జూన్ 1: వ్యవసాయ క్షేత్రంలో ఫామ్‌పాండ్ నిర్మించుకోవడం ద్వారా అటు వ్యవసాయంతో పాటు ఇటు చేపల పెంపకం చేపట్టి ఆదాయాన్ని సంపాదించుకోవచ్చని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ రైతులకు సూచించారు. శనివారం కామారెడ్డి మండలం ఉగ్రవాయిలో ఉపాధి హామీ పథకం కింద నిర్మిస్తున్న ఫామ్‌పాండ్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కూలీలతో కలిసి కాసేపు మట్టి తవ్వకాలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొర్రమీను చేపలకు మార్కెట్‌లో ఎంతో డిమాండ్ ఉందన్నారు. ఏడాదిలో మూడుసార్లు ఫామ్‌పాండ్‌లో చేప పిల్లల పెంపకం చేపట్టవచ్చని తెలిపారు. రైతులకు ఆదాయం సమకూరడంతో పాటు ఆ నీటిని వ్యవసాయ క్షేత్రానికి తరలించడం ద్వారా రసాయనిక ఎరువులు వేసే అవసరం కూడా ఉండదని అన్నారు. వ్యవసాయ క్షేత్రాల్లో ఫామ్‌పాండ్ నిర్మించుకోవడానికి ముందుకు వచ్చే ఆసక్తిగల సన్న, చిన్నకారు రైతులకు సబ్సిడీతో పాటు సాంకేతిక సలహాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో మలహరి తదితరులు పాల్గొన్నారు.

‘రవాణాశాఖలో కొత్తరూల్స్‌పై నేను ఎలాంటి ప్రకటన చేయలేదు’

కామారెడ్డి టౌన్, జూన్ 1: రవాణా శాఖలో కొత్తరూల్స్‌పై తాను ఎలాంటి ప్రకటన చేయలేదని ఆర్‌టీవో శ్రీనివాస్‌రెడ్డి శనివారం తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ కోసం రవాణా శాఖ కార్యాలయానికి రావాల్సిన అవసరం లేదంటూ, డ్రైవింగ్ స్కూల్‌కు వెళితే సరిపోతుందంటూ సోషల్ మీడియాలో తాను చెప్పినట్లుగా వచ్చిన వార్తను తాను ప్రకటించలేదని తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ నుంచి తమకు ఎలాంటి ఆర్డర్స్ రాలేదని తెలిపారు. అధికారికంగా వెలువడే వరకు ప్రజలను తప్పుదోవ పట్టించేలాగా ఎలాంటి స్టేట్‌మెంట్‌లు ఇవ్వవద్దని కోరుకుంటున్నానన్నారు.

SUPER HIT నేడే చూడండి



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00	SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC శివశక్తి ఎ/సి - కాప్రా 11.00,2.00,6.00,9.00	SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30
విశ్వనాథ్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45	రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
మల్లిఖార్జున 70ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30	శ్రీసాయిరాం 70ఎ/సి - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00,1.35,3.10,5.50,8.25,11.00	జీవీఎస్‌ఎమ్ - మలీనగూడ 10.10,1.15,4.20,7.25,10.30	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00,1.50,8.00,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.20,1.10,4.15,7.15,7.30,10.15	నెక్సెస్ సత్వ - కవాడిగూడ 10.20,1.25,4.30,7.35,10.40	సినిమాస్ - బాలానగర్ 10.20,1.20,4.20,7.20,10.20
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.40,1.45,4.50,7.55,11.00	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.30,1.35,4.40,7.45,10.50	సినిమాస్ - చందానగర్ 10.20,1.20,4.20,7.20,10.20
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.20,1.25,4.30,7.35,10.40	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,1.20,4.40,7.35,10.55	సినీటౌన్ - మియాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30
		రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి

ఈనెల 7న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్	ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR అట్రియమ్ - గచ్చిబౌలి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	PVR ఎస్‌2 సోము - మల్లాపూర్	మంత్రామాల్ - అత్తాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	సుధా - శాలిబండ	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	టివోలి - సికింద్రాబాద్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎం.పి మాల్ - కాచిగూడ	డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్	సినిమాస్ - బాలానగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR గలేరియా - పంజాగుట్ట	జివిఎస్‌ఎమ్ - మలీనగూడ	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	సినిమాస్ - చందానగర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	నెక్సెస్ సత్వ - కవాడిగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్	షా షహెన్‌షా - చింతల్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్
PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి				మరియు మీ అభిమాన థియేటర్లలో

GLOBAL CINEMAS RELEASE



సంధ్య 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్	తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్

జగదాంబ - ఘట్‌కేసర్	కుమార్ 70 - కాచిగూడ	రామకృష్ణ 70 - అబిడ్స్	ఆరాధన 70 - తార్నాక	రంగ 70 - జీడిమెట్ల	సాయిపూజ 70 - సూరారం
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	వెంకటరమణపద్మావతి - కాచిగూడ	రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్	సంపూర్ణ 70 - వనస్థలిపురం	సెన్సేషన్ సస్పెన్స్ - ఖైరతాబాద్	మహేశ్వరి 70 - మహేశ్వరం
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	సినిమాస్ - బాలానగర్	టివోలి - సికింద్రాబాద్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఎం.పి మాల్ - కాచిగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	సినిమాస్ - చందానగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	PVR ఎస్‌2 సోము - మల్లాపూర్	జివిఎస్‌ఎమ్ - మలీనగూడ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	సినీటౌన్ - మియాపూర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	నెక్సెస్ సత్వ - కవాడిగూడ	ఏషియన్ రాధిక - కాప్రా	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
PVR గలేరియా - పంజాగుట్ట	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి	మూవీమ్యాక్స్ - మౌలాలి
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	మంత్రామాల్ - అత్తాపూర్	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మూవీటైమ్ - అమీర్‌పేట	జె.పి.సినిమాస్ - చందానగర్
		ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

MYTHRI MOVIE DISTRIBUTORS LLP



సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

జగదాంబ - ఘట్‌కేసర్	కుమార్ ఎ/సి - కాచిగూడ	సంపూర్ణ 70 - వనస్థలిపురం	స్వప్న 35ఎంఎం - కాటెదాన్
మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్	వెంకటరమణపద్మావతి - కాచిగూడ	రంగ 70ఎంఎం - జీడిమెట్ల	సాయిపూజ 70 - సూరారం
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్	రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్	ఆరాధన 70ఎంఎం - తార్నాక	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	రాజ్యలక్ష్మి 70ఎంఎం - ఉప్పల్	సెన్సేషన్ సస్పెన్స్ - ఖైరతాబాద్	మహేశ్వరి 70ఎంఎం - మహేశ్వరం

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	సినిమాస్ - బాలానగర్	టివోలి - సికింద్రాబాద్
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	PVR అట్రియమ్ - గచ్చిబౌలి	ఎం.పి మాల్ - కాచిగూడ	సినీ ప్లానెట్ - కొంపల్లి	సినిమాస్ - చందానగర్	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR ఆర్.కె. - బంజారాహిల్స్	PVR ఎస్‌2 సోము - మల్లాపూర్	జివిఎస్‌ఎమ్ - మలీనగూడ	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	సినీటౌన్ - మియాపూర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	నెక్సెస్ సత్వ - కవాడిగూడ	ఏషియన్ రాధిక - కాప్రా	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
PVR గలేరియా - పంజాగుట్ట	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి	మూవీమ్యాక్స్ - మౌలాలి
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ	మంత్రామాల్ - అత్తాపూర్	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మూవీటైమ్ - అమీర్‌పేట	జె.పి.సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	సుధా - శాలిబండ	ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట			

MYTHRI MOVIE DISTRIBUTORS LLP



సప్తగిరి 70 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

తాళ్ళూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 11.15,2.15,6.15,9.15	ఆరాధన 70ఎంఎం - తార్నాక 11.00,2.00,6.00,9.00	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 11.40am

PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.45pm	PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 5.15pm	డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 1.40pm	సినిమాస్ - చందానగర్ 10.50pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.35pm	PVR ఎస్‌2 సోము - మల్లాపూర్ 10.20pm	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.30,7.25	సినీటౌన్ - మియాపూర్ 5.10pm
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 4.55pm	జివిఎస్‌ఎమ్ - మలీనగూడ 4.35pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 1.30pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 5.10pm
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 3.10pm	నెక్సెస్ సత్వ - కవాడిగూడ 1.50pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.30,10.40	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.45pm
PVR గలేరియా - పంజాగుట్ట 8.00pm	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.45pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.30pm	మూవీటైమ్ - అమీర్‌పేట 2.00pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 5.10pm	మంత్రామాల్ - అత్తాపూర్ 2.00pm	సినిమాస్ - బాలానగర్ 10.50pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 9.05pm			జె.పి.సినిమాస్ - చందానగర్ 10.50,4.45

SREE SREENIVASA SCREENS RELEASE

మౌనికను అభినందించిన మంత్రి కోమటిరెడ్డి


మౌనికను అభినందిస్తున్న మంత్రి

డిచ్‌పల్లి,జూన్ 1:ధర్పల్లి మండల కేంద్రానికి చెందిన మౌనిక ఇటీవల శ్రీలంకలో జరిగిన అండర్-20 టెన్నిస్ బాల్ ఇంటర్నేషనల్ క్రికెట్ టోర్నమెంట్‌లో ప్రతిభ చూపి గోల్డ్ మెడల్ సాధించారు. ఈ పోటీల్లో 6దేశాలు పాల్గొన్నాయి.మౌనిక కోచ్ లతీఫ్ ఉద్దీన్ ఆధ్వ ర్యంలో గోల్డ్ మె డల్ సాధించిన మౌనిక మంత్రికోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించి 50వేలనగదు ప్రోత్సాహకం అందజేశారు. ఈకార్యక్ర మంలో ఎమ్మెల్యే డా.భూ పతిరెడ్డి, ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి, విండో ఛైర్మన్ రాం చందర్ గౌడ్, ధర్పల్లి సీనియర్ నాయకులు మనోహర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 7న బ్రహ్మాండమైన విడుదల



GLOBAL CINEMAS RELEASE

విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30

భ్రమరాంబ 70 ఎ/సి - కూకట్‌పల్లి (Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound) 11.30,2.45,6.30,9.45	కోణార్క్ 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 2.30,9.30
టివోలి - సికింద్రాబాద్ 2.00,10.00	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.20,7.30	తాళ్ళూరి - ఇసిఐఎల్ 11.15,9.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.40,3.55,8.30,10.50	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 1.40,10.40
	మంత్రామాల్ - అత్తాపూర్ 4.50,10.35
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి 10.30,1.15,7.15,10.20	డిఎస్‌ఎల్ మాల్ - ఉప్పల్ 4.55,10.00
	ఏషియన్ సత్యం - అమీర్‌పేట 1.35,4.25,7.45
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.40,7.50	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.25,10.35
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.25,7.40,10.30	సినీ ప్లానెట్ - కొంపల్లి 1.45,7.40
PVR ఆర్.కె. - బంజారాహిల్స్ 2.00pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.30,7.30
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 2.00,8.05	ఏషియన్ రాధిక - కాప్రా 4.30pm
PVR గలేరియా - పంజాగుట్ట 2.00,10.50	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.40pm
PVR ఐకాన్ - హైటెక్‌సిటీ 2.30,10.45	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 7.35pm
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 2.05,7.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.50pm
PVR పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 2.20,8.05	సినిమాస్ - బాలానగర్ 2.10,8.00
PVR ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి 1.45pm	సినిమాస్ - చందానగర్ 2.10,8.00
PVR అట్రియమ్ - గచ్చిబౌలి 4.50,10.30	సినీటౌన్ - మియాపూర్ 1.00pm
PVR ఎస్‌2 సోము - మల్లాపూర్ 1.20,7.25	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.00pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 2.00,7.50	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.15pm
ఎం.పి మాల్ - కాచిగూడ 4.50,10.40	మూవీటైమ్ - అమీర్‌పేట 2.45pm
జివిఎస్‌ఎమ్ - మలీనగూడ 1.20,7.10,10.10	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 4.30pm
నెక్సెస్ సత్వ - కవాడిగూడ 11.00,7.50,10.50	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.30,4.00,8.00
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.45,10.20	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.30,7.25
మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.15,8.00	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 1.30,10.30

కాంగ్రెస్ సర్కారు ఏర్పడ్డాకే..
తెలంగాణ రాష్ట్రం వచ్చినట్లు ఉంది

» గడచిన దశాబ్దం.. ఓ విషాదం: హరగోపాల్

» గత సర్కారు సాగును పట్టించుకోలేదు: కోదండరాం

రాజేంద్రనగర్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే తెలంగాణ రాష్ట్రం వచ్చినట్లు అనిపిస్తోందని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. రాష్ట్రంలో గత దశాబ్దం ఒక విషాదంగా మిగిలిపోయిందన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం(పీజేటీఎస్ఏయూ) తెలంగాణ వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం(టాసా), వర్సిటీ బోధనేతర సిబ్బంది సంఘం ఆధ్వర్యంలో శనివారం రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హరగోపాల్ మాట్లాడారు. ఈ ప్రభుత్వం విశ్వవిద్యాలయాలకు నిధులు కేటాయించాలన్నారు. ప్రభుత్వ కార్యదర్శులకు విశ్వవిద్యాలయాల బాధ్యతలను అప్పగిస్తే వారేం చేయగలుగుతారని ప్రశ్నించారు. వ్యవసాయ పరంగా తెలంగాణ అభివృద్ధికి ఎన్నో అవకాశాలున్నా గత ప్రభుత్వాలు ఆ దిశగా కృషి చేయలేదని ప్రొఫెసర్ కోదండరాం విమర్శించారు. తెలంగాణకు విత్తన భాండాగారం అనే పేరున్నప్పటికీ సన్న, చిన్న కారు రైతులకు మేలు చేసేలా గత ప్రభుత్వం చర్యలు చేపట్టలేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం చర్యలు, సంప్రదింపులకు తలుపులు తెరవడం హర్షణీయమని అన్నారు.

ఆ పట్టణాల పేర్లు కూడా మార్చాలి

» బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి డిమాండ్

హైదరాబాద్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): రాచరికపు ఆనవాళ్లు ఉన్నాయంటూ రాష్ట్ర ప్రభుత్వ లోగోను మార్చిన రేవంత్ సర్కార్ అవే ఆనవాళ్లతో కొనసాగుతున్న కొన్ని పట్టణాలు, జిల్లాల పేర్లు కూడా మార్చాలని బీజేపీ శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఆదిలాబాద్ పేరును ఎదులాపురంగా, నిజామాబాద్‌ను ఇందూరుగా, జహీరాబాద్‌ను పెద్దెక్కిలిగా, కరీంనగర్‌ను ఎలగందలగా, సికింద్రాబాద్‌ను లష్కర్ లేదా ఉల్వులుగా, మహబూబ్‌నగర్‌ను పాలమూరుగా, మహబూబాబాద్ పేరును మానుకోటగా మార్చి తెలంగాణ సంస్కృతిక పునరుజ్జీవనానికి బాటలు వేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం రూపొందించిన కొత్త లోగోలో అమరవీరుల స్థూపం పెట్టడాన్ని స్వాగతిస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలలో ప్రాణాలర్పించిన వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగంతో పాటు, వారి తల్లి, తండ్రి లేదా భార్యకు ప్రతినెలా రూ. 25 వేల అమరవీరుల గౌరవ పెన్షన్, ఇళ్ల స్థలాలు అందజేస్తామన్న హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

నాగేంద్రరావు పదవీ కాలాన్ని పొడిగించొద్దు

» నల్ల బ్యాడ్జీలతో నీటి పారుదల ఉద్యోగుల నిరసన

హైదరాబాద్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): నీటి పారుదల శాఖ ఈఎన్‌సీ(ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్, క్వాలిటీ కంట్రోల్) బి.నాగేంద్రరావు పదవీ కాలాన్ని ఆర్నెళ్ల పాటు పొడిగిస్తూ వెలువరించిన ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆ శాఖ ఉద్యోగులు, అధికారులు నిరసన తెలిపారు. శనివారం వీరంతా నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. పదవీ విరమణ చేసిన వారిని సలహాదారులుగా, ఓఎస్డీలుగా నియమించుకుంటే తమకెలాంటి అభ్యంతరం లేదని.. కేడర్ పోస్టుల్లో నియమించడం వల్ల సర్వీసులో ఉన్న ఉద్యోగులకు అన్యాయం జరుగుతుందని, పదోన్నతుల ప్రక్రియకు విఘాతం కలుగుతుందని ఉద్యోగులు మండిపడ్డారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సీఎంవో ఈ మెయిల్‌కు వినతి పత్రాలను పంపించారు. ఈ నెల 7 నుంచి ఈఎన్‌సీ సర్వీసు పొడిగింపుపై నిరసనలు ముమ్మరం చేయాలని సంఘాలు నిర్ణయించాయి. మరోవైపు పదవీ విరమణ చేసిన వారి సర్వీసును పొడిగిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని హైదరాబాద్ ఇంజనీర్స్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణరెడ్డి, చక్రధర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రవీందర్‌లు సీఎంకు వినతి పత్రం అందించారు.

ఏసీబీ దర్యాప్తు.. మరింత లోతుగా!

గొర్రెల డబ్బులు పంచుకున్నది అధికారులు, ప్రైవేటు వ్యక్తులేనా? రాజకీయ నేతల ప్రమేయం ఉందా?

» 700కోట్ల అక్రమాలపై త్వరలో నివేదిక

» రాంచందర్, కల్యాణ్ కస్టడీకి కోర్టులో పిటిషన్ వేయాలని ఏసీబీ యోచన

హైదరాబాద్, జూన్ 1(ఆంధ్రజ్యోతి): గొర్రెల పంపిణీ పథకంలో భారీగా అక్రమాలు జరిగిన విషయం వెలుగులోకి వస్తుండడంతో.. దీనిపై మరింత లోతుగా దర్యాప్తు జరపాలని అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) భావిస్తోంది. సుమారు రూ.4 వేల కోట్లు ఖర్చు చేసిన ఈ పథకంలో ప్రాథమిక దర్యాప్తులోనే రూ.700కోట్ల అక్రమాలు జరిగినట్లు తేలడంతో.. లోతుగా దర్యాప్తు జరిపితే మరిన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని యోచిస్తోంది. ఈ మేరకు ఇప్పటివరకు జరిపిన దర్యాప్తు, ఎవరెవరి ప్రమేయం ఎంతవరకు ఉంది అనే వివరాలతో ప్రభుత్వానికి త్వరలో ప్రాథమిక నివేదిక అందజేసి.. తదుపరి దర్యాప్తునకు అనుమతి కోరనుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2015లో గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించి వేలాది మంది లబ్ధిదారులకు జీవాలను పంపిణీ చేసిన విషయం తెలిసిందే. అయితే గొర్రెల పంపిణీకి సంబంధించిన బిల్లుల చెల్లింపులో అక్రమాలు జరిగాయంటూ ఆంధ్రప్రదేశ్ రైతులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గచ్చిబౌలి పోలీసులు తొలుత కేసు నమోదు చేశారు. ఆ తరువాత ప్రభుత్వ ఆదేశం మేరకు ఏసీబీ రంగంలోకి దిగింది. అయితే రూ.2.10 కోట్ల అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై ఏసీబీ దర్యాప్తు చేపట్టగా.. ఏకంగా రూ.700కోట్ల అక్రమాలు జరిగినట్లు తేలింది. ప్రైవేటు వ్యక్తులు, దళారులు, ప్రభుత్వ ఉద్యోగుల అరెస్టుతో మొదలై మాజీ మంత్రి ఓఎస్డీ, టీఎస్ఎల్‌డీఏ సీఈవోను అరెస్టు చేసేదాకా వెళ్లింది. ఈ కేసులో ఇప్పటివరకు మొత్తం 12 మంది అరెస్టు కాగా.. శుక్రవారం అరెస్టయిన తెలంగాణ స్టేట్ లైవ్ స్టాక్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ సీఈవో సబావత్ రాంచందర్, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ మాజీ ఓఎస్డీ జి.కల్యాణ్‌కుమార్‌లు కీలకంగా వ్యవహరించినట్లు ఏసీబీ భావిస్తోంది. వీరిని ప్రశ్నిస్తే మరిన్ని అక్రమాలు, మరికొందరి పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికే రూ.700 కోట్ల అక్రమాలు జరిగినట్లు తేలడంతో.. పరిమిత అధికారం ఉన్న రాంచందర్, కల్యాణ్‌లే ఇదంతా చేశారా? లేక వారి వెనక ఎవరైనా రాజకీయ నాయకుల ప్రమేయం ఉందా? అనే కోణంలో విచారించాలని యోచిస్తున్నారు. ఇందుకోసం.. ప్రస్తుతం జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న వీరిద్దరిని కోర్టు అనుమతితో తమ కస్టడీకి తీసుకునేందుకు ఏసీబీ ప్రత్యేక కోర్టులో వచ్చేవారం పిటిషన్ దాఖలు చేయనున్నట్లు తెలుస్తోంది. ప్రైవేటు వ్యక్తుల్లో మొహిదొద్దీన్, ఆయన కుమారుడిని ప్రశ్నించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. పశుసంవర్ధక శాఖలో ఫైళ్ల మాయంపై కూడా ఆరా తీయనున్నట్లు సమాచారం.



కేసుల వివరాల సేకరణ..

గత ప్రభుత్వ హయాంలో జరిగిన గొర్రెల పంపిణీపై అప్పట్లో పలు పోలీస్‌స్టేషన్ల పరిధిలో కేసులు నమోదయ్యాయి. ఒక్కో యూనిట్‌లో నిర్దేశించిన జీవాల కంటే తక్కువగా ఇవ్వడం, ఇచ్చిన వెంటనే ఫొటోలు తీసుకుని వెనక్కి తీసుకెళ్లడం, ఇలా అనేక అక్రమాలపై ఈ కేసులు నమోదయ్యాయి. ఆయా పోలీస్‌స్టేషన్లలో నమోదైన కేసుల వివరాలను ఏసీబీ అధికారులు సేకరించే పనిలో నిమగ్నమయ్యారు. వీటిలో.. హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం బావుపేట గ్రామంలో 21 మందికి గొర్రెల యూనిట్లు మంజూరయ్యాయి. వీరిలో 11 మందికి 2021 ఏప్రిల్ 10న ఏపీలోని గుంటూరు జిల్లా మాచర్ల నుంచి 11 యూనిట్ల గొర్రెలు తీసుకొచ్చారు. గొర్రెల కొనుగోలు కోసం ఏపీకి వెళ్లిన అధికారులతో అక్కడి దళారీ ఒకరు రీ- సైక్లింగ్‌కు ముందస్తు ఒప్పందం కుదుర్చుకున్నాడు. బావుపేట శివారులో గొర్రెలను దించి.. ఒక్కో యూనిట్‌కు రూ.72,500 చొప్పున లబ్ధిదారులకు చెల్లించి.. అధికారుల ధ్రువీకరణ అనంతరం తిరిగి అదే వాహనంలో గొర్రెలను ఏపీకి తీసుకెళ్తుండగా హసన్‌పర్తి పోలీసులు అడ్డుకొని కేసు నమోదు చేశారు. ఇక జనగామ జిల్లా బచ్చన్నపేటకు చెందిన గొల్ల కురుమలకు ఏపీలోని ప్రకాశం జిల్లా ఒంగోలు, గుంటూరు జిల్లాలోని పిడుగురాళ్ల, వినుకొండ నుంచి గొర్రెలను తీసుకొచ్చి.. లబ్ధిదారులతో ఫొటోలు దిగి, ఒక్కొక్కరికి రూ.70 వేలు చేతిలో పెట్టి.. అదేరోజు సాయంత్రం గొర్రెలను తిరిగి తీసుకెళ్లారు.

మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేసినా..

2021 జనవరి 21న జగిత్యాల జిల్లాలో సాక్షాత్తూ అప్పటి పశుసంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ చేతుల మీదుగా లాంఛనంగా పంపిణీ చేసిన యూనిట్లలో కూడా గోల్‌మాల్ జరిగింది. 21 గొర్రెలకు బదులుగా.. 13-16 గొర్రెలు మాత్రమే ఇచ్చి దోకా చేశారు. మొదటి విడతలో అప్పటి ప్రభుత్వం 3.50 లక్షల యూనిట్లు పంపిణీ చేయగా... అత్యధిక యూనిట్ల పంపిణీలో ఇదే తరహాలో దందా జరిగింది. ఈ గొర్రెల దందాలో కొందరు ఎమ్మెల్యేలు, మంత్రులు, రాష్ట్ర పశుసంవర్ధకశాఖ అధికారులు, కాంట్రాక్టర్లు, బ్రోకర్లు... భాగస్వాములైనట్లు ఆరోపణలు ఉన్నాయి. రాష్ట్రంలోని గొల్ల కురుమలకు రూ.75 వేలు చేతిలో పెట్టి.. యూనిట్లు కాజేసిన సంఘటనలు, గొర్రెలతో లబ్ధిదారుల ఫొటోలు తీయించి, వాహనాల్లో తీసుకెళ్లి, రైతులతో అగ్రిమెంటు చేసుకొని, మళ్లీ అవే వాహనాల్లో తిరిగి జీవాలను తీసుకెళ్లిన ఉదంతాలు కోకొల్లలుగా జరిగాయి. 20 గొర్రెలు, ఒక పొట్టేలుకు బదులుగా... చిన్న పిల్లలు, నాణ్యతలేని గొర్రెలు, రోగాల బారిన పడిన జీవాలను కూడా రైతులకు అంటగట్టారు. గొర్రెల రీ- సైక్లింగ్ అక్రమ రవాణాపై అప్పట్లో కేసులు కూడా నమోదయ్యాయి. రాష్ట్ర పశుసంవర్ధక శాఖకు చెందిన 24 మంది అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు. కొందరు అధికారులను సస్పెండ్ చేశారు. మరికొందరిని ప్రొక్యూర్మెంట్ బాధ్యతల నుంచి తప్పించారు. అప్పుడు జరిగిన అక్రమాలన్నింటిపైనా ఇప్పుడు ఏసీబీ అధికారులు పూర్తి ఆధారాలతో దర్యాప్తు జరుపుతున్నారు.

విధులకు ఆటంకం కలిగించిన వారిపై ఫిర్యాదు..

రూ.వందల కోట్ల అక్రమాల కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రాంచందర్‌ను ఆయన కార్యాలయంలో ఏసీబీ అధికారులు అదుపులోకి తీసుకునేందుకు వెళ్లిన సమయంలో హైడ్రామా చోటు చేసుకుంది. శుక్రవారం తన కార్యాలయానికి వచ్చిన ఏసీబీ అధికారులకు సహకరించేందుకు రాంచందర్ నిరాకరించారు. చివరికి తమ వద్ద ఉన్న ఆధారాలను చూపించడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఏసీబీ అధికారుల వెంట బయలుదేరారు. అయితే అదే సమయంలో కొందరు సిబ్బంది రాంచందర్‌కు అనుకూలంగా వ్యవహరిస్తూ ఏసీబీ అధికారుల విధులకు ఆటంకం కలిగించారు. దీంతో వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు ఏసీబీ అధికారులు సిద్ధమవుతున్నారు. అత్యంత కీలకమైన కేసు కావడంతో ఎక్కడ, ఏ చిన్న తప్పిదానికి ఆస్కారం లేకుండా, ప్రతిదీ పక్కాగా, చట్టప్రకారం ముందుకెళ్లాలని దర్యాప్తు అధికారులు నిర్ణయించారు. భవిష్యత్తులో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశం ఉన్నందున.. ఈ తరహా ఇబ్బందులకు ఆస్కారం లేకుండా కూడా ఈ ఫిర్యాదు ఉపయోగపడుతుందని వారు భావిస్తున్నారు.

మమ్మల్నెందుకు పిలవలేదు!

» సీఎం రేవంత్‌కు బండి సంజయ్ ప్రశ్న

» ట్యాంపింగ్ వివాదంపై సీబీఐ విచారణ కోరాలంటూ సీఎంకు లేఖ



న్యూఢిల్లీ, హైదరాబాద్, జూన్ 1 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల కోసం కాంగ్రెస్ అగ్ర నేత సోనియా గాంధీని ఆహ్వానించిన సీఎం రేవంత్ రెడ్డి.. రాష్ట్రం ఏర్పాటులో కీలకపాత్ర పోషించిన బీజేపీ నేతలను ఎందుకు ఆహ్వానించలేదో చెప్పాలని ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంపీ బండి సంజయ్ డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో రాష్ట్ర ఏర్పాటు బిల్లుకు పూర్తిస్థాయిలో మద్దతునిచ్చిన పార్టీ బీజేపీ అని గుర్తు చేశారు. ఢిల్లీలో ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. బిల్లు ఆమోదం పొందే సమయంలో కేసీఆర్ సభలో లేరని, బిల్లుకు ఓటు కూడా వేయలేదని అన్నారు. ఉద్యమ సమయంలో ఆత్మహత్యలను ఆపేందుకు బీజేపీ నేత సుష్మా స్వరాజ్ కృషి చేశారని సంజయ్ చెప్పారు. ఆనాటి ఆత్మహత్యలకు సోనియా, కాంగ్రెస్ పార్టీలే కారణమని ఆరోపించారు. గతంలో రేవంత్ కూడా సోనియాను బలిదేవత అన్నారని గుర్తు చేశారు. కేసీఆర్‌ను ఆహ్వానించడానికి ఉత్సాహం చూపిన రేవంత్ బీజేపీ నేతలను ఎందుకు విస్మరించారని ప్రశ్నించారు. ఎన్నికల ఫలితాల తర్వాత కాంగ్రెస్‌లో బీఆర్ఎస్ విలీనానికి కేసీఆర్ రహస్య ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. కాగా, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తీవ్రత నేపథ్యంలో దానిపై సీబీఐ విచారణ కోరాల్సిన అవసరం ఉందని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా కేంద్రానికి లేఖ రాసి చిత్తశుద్ధి నిరూపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కేసుతో తెలంగాణ ప్రతిష్ఠ మసకబారిందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోకి సీబీఐ ప్రవేశాన్ని నిషేధిస్తూ గత ప్రభుత్వం ఇచ్చిన జీవోను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈమేరకు సంజయ్ శనివారం సీఎం రేవంత్‌కు లేఖ రాశారు. ఫోన్ ట్యాపింగ్‌తో బీఆర్ఎస్ పెద్దలు అధికార పార్టీ సహ ప్రతిపక్ష ప్రజాప్రతినిధుల హక్కులను మంట కలిపారని ఆరోపించారు. ఈ వ్యవహారంలో కేసీఆర్, కేటీఆర్ ప్రాత ఉందని వెలుగు చూసినా కనీసం నోటీసులు ఇవ్వకపోవడాన్ని చూస్తుంటే రాష్ట్ర దర్యాప్తు సంస్థల తీరుపై అనుమానాలు కలుగుతున్నాయన్నారు.

పోలింగ్ సరళిపై బీజేపీ నేతల సమీక్ష

లోక్‌సభ ఎన్నికలపై బీజేపీ ముఖ్యనేతలు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం సమీక్ష నిర్వహించారు. ఎన్నికల ఇంచార్జి అభయ్ పాటిల్, సంస్థాగత రాష్ట్ర ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్, ఎంపీ కె.లక్ష్మణ్, జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, గరికపాటి మోహన్‌రావు, ఎస్.రాంచందర్‌రావుతో పాటు జిల్లా పార్టీ అధ్యక్షులు, పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జులు, ఎంపీ అభ్యర్థులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఆయా నియోజకవర్గాల్లో పోలింగ్ సరళిపై సమీక్షించారు. అభ్యర్థుల అభిప్రాయాలను, ప్రచారం సందర్భంగా పార్టీ శ్రేణుల పనితీరును అభయ్‌పాటిల్ అడిగి తెలుసుకున్నారు. ఈ నివేదికను జాతీయ నాయకత్వానికి నేడో, రేపో అందించనున్నారని పార్టీ వర్గాలు తెలిపాయి.

డిగ్రీ పరీక్షల్లో ముగ్గురు విద్యార్థులు డిబార్

● డిగ్రీ పరీక్షల్లో 627మంది విద్యార్థులు గైర్హాజరు

డిచ్‌పల్లి, జూన్ 1: తెలంగాణ విశ్వవిద్యాలయం పరిధిలో శనివారం ఉదయం జరిగిన డిగ్రీ 6వ సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష, మధ్యాహ్నం జరిగిన 1వ సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.ఎల్లారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఒకరు, నిజామాబాద్ ఇందూరు ఉషోదయ మహిళ డిగ్రీ కళాశాలలో ఒకరు డిబార్ కాగ, బోధన్ ఎస్వీ పరీక్ష కేంద్రంలో చూచి రాతలకు పాల్పడుతు మరొకరు డిబార్ అయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొ. ఘంట చంద్రశేఖర్ తెలిపారు.ఉమ్మడి నిజామాబాద్ పరిధిలోని 38పరీక్ష కేంద్రాల్లో ఉదయం జరిగిన పరీక్షలకు 7642 అభ్యర్థులకు గాను 7212 మంది హాజరుకాగ 430 విద్యార్థులు గైర్హాజరయ్యారని, మధ్యాహ్నం నిర్వ హించిన పరీక్షలకు 3798 మంది విద్యార్థులకు గాను 3599 పరీక్ష కు హాజర య్యారని, 197మంది విద్యార్థులు ఈ పరీక్షలకు గైర్హాజరయ్యారని ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొ.ఘంట చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. 4ప్రత్యేక స్క్వాడ్ బృం దాలు తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. నిజామాబాద్, కామారెడ్డి లోని పలు పరీక్ష కేంద్రాలను ఆడిట్ సెల్ డైరెక్టర్ చంద్రశేఖర్, జాయింట్ డైరెక్టర్ అతీక్ సుల్తాన్ గోరి లు తనిఖీలు చేశారు

బోధన్ కోర్టులో చట్టాలపై అవగాహన



చట్టాలపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్,జూన్1: బోధన్ కోర్టులో శనివారం రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ వైజయంతి, డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ లక్ష్మీనర్సయ్య ఆదేశాల మేరకు కోర్టులో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్యామ్‌రావు భారతీయ న్యాయ సంహిత చట్టం 2023 గురించి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమ్మయ్య వివరించారు. భారతీయ నాగరిక సురక్ష సంహిత గురించి వివరించారు. భారతీయ సాక్ష అధినీయం న్యాయం 2023 గురించి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూసర్ చిద్రపు రాణి చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్లు జయేష్‌రెడ్డి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ పద్మారావు,ఎక్సైజ్ అధికారి పవన్‌గౌడ్, కోటగిరి ఎస్ఐ సందీప్, రుద్రూర్ ఎస్ఐ అప్పారావు, బోధన్ టౌన్ ఎస్ఐ రామారావు, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ బాబు, ఎండీ ఇలియాజ్, బాబురావు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ వందన, కోర్టు సిబ్బంది, కానిస్టేబుళ్లు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

ఏర్గట్ల,జూన్ 1: తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ సోనియా గాంధీ పదేళ్లయినప్పటికీ నేడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే మొదటి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చా లని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు శివన్నోల్ల శివకు మార్ తెలి పారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్య కర్త ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీని నమ్ముకొని ఉన్న ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని, సీఎం కావాలని ఏర్గట్లలో కట్టిన మూడుపును సీఎం చేతుల మీదుగా విడిపిస్తామని అన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్య కర్తలు పాల్గొ న్నారు.

● నేడు రాష్ట్ర అవతరణ వేడుకలు

డిచ్‌పల్లి: మండల కేంద్రంలో ఆదివారం ఉదయం 8గంటల కు రాష్ట్ర అవరతణ వేడుకలకు అంగరంగ వైభోపేతంగా నిర్వహన ఉం టుందని, అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరుకావలని తహసీల్దార్ ప్రభాకర్, ఎంపీడీవో రవీందర్ పిలుపునిచ్చారు. ఈ వేడుకలకు తెలం గాణ ఉద్యమ కారులు హాజరుకావలని పిలుపునిచ్చారు.

● దశాబ్ది ఉత్సవాలు ఏర్పాట్లు పూర్తి

కోటగిరి: కోటగిరి ఉమ్మడి మండలంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ కాంతులతో అలంకరించారు. ఉదయం జాతీయ జెండాను ఎగురవేసి దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని ఎంపీడీవో మనోహర్ రెడ్డి తెలిపారు.

ఎన్నికల ఫలితాలపై జోరుగా బెట్టింగ్

● తమ పార్టీ అభ్యర్థే గెలుస్తాడంటూ ఛాలెంజ్‌లు
● రసవత్తరంగా జహీరాబాద్ పార్లమెంట్ స్థానం?
● క్రాస్ ఓటింగ్‌పై సర్వత్రా చర్చలు
● గెలుపుపై ఎవరి ధీమా వారిదే

బాన్సువాడటౌన్, జూన్ 1: నేడు ఎక్కడ చూసినా ఎలక్షన్ బెట్టింగ్‌ల జోరు సాగుతోంది. పార్లమెంట్ ఎన్నికల ఫలితాల వేళకాయ్ రాజా కాయ్ అంటూ బెట్టింగ్ బంగార్రాజులు సందడి చేస్తున్నారు. ఏపార్టీకి ఎన్ని సీట్లు వస్తాయి, ఏ పార్టీ అభ్యర్థి ఎంత మెజార్టీతో గెలుస్తాడోనని పందెం కాస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికలు ముగిశాయి. ఓటర్లు తీర్పు ఎవరి పక్షాన ఇచ్చారో మరో మూడు రోజుల్లో తేలనుంది. జూన్ 4న జరిగే ఎన్నికల ఫలితాల్లో విజయం ఎవరిని వరిస్తుందో ఎవరిని దూరం పెడుతుందో వేచి చూడాల్సిందే. కానీ కొంత మంది ఔత్సాహికులు మాత్రం అప్పటి వరకు ఎదురుచూడలేక పోతున్నారు. ఫలితాలకు ముందే తమతమ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఫలానా పార్టీ అభ్యర్థే గెలుస్తాడంటూ జోష్యం చెబుతున్నారు. మొన్నటి వరకు ఐపీఎల్ బెట్టింగ్, తాజాగా ఎన్నికల ఫలితాలపై బెట్టింగ్‌ల దందా జోరుగా కొనసాగుతున్నట్లు సమాచారం. అయితే ఈ బెట్టింగ్ దందా పట్టణాల నుంచి పల్లెలకు కూడా పాకింది. పల్లె ప్రజలు తమ పార్టీ అభ్యర్థే గెలుస్తాడంటూ ఘంటాపథంగా చెబుతూ ఛాలెంజ్‌లు విసురుతున్నారు. ఎవరైనా బెట్టింగ్ కాసే వారు ఉంటే ముందుకు రావాలని, నమ్మకమున్న వ్యక్తుల వద్ద ఒప్పందం కుదుర్చుకునేందుకు చర్యలు జరుపుతున్నట్లు సమాచారం.

● రసవత్తరంగా జహీరాబాద్ ఎంపీ స్థానం?

పార్లమెంట్ ఎన్నికల ఫలితాల వేళ జహీరాబాద్ స్థానం రసవత్తరంగా మారింది. ఇక్కడ జహీరాబాద్, అంథోల్, నారాయణ్‌ఖేడ్, జుక్కల్, బాన్సువాడ, ఎల్లారెడ్డి, కామారెడ్డిలతో కలిపి మొత్తం 7నియోజకవర్గాలున్నాయి. ప్రధానంగా మూడు పార్టీలైన బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థుల మధ్యే పోటీ నెలకొంది. ఈ పార్లమెంట్ స్థానంలో బీఆర్ఎస్ నుంచి గాలికుమార్, బీజేపీ నుంచి బీబీపాటిల్, కాంగ్రెస్ నుంచి సురేష్ షెట్కార్‌లు పోటీ పడ్డారు. కానీ ఎన్నికల ఫలితాలలో మాత్రం జహీరాబాద్ పార్లమెంట్ స్థానం అత్యంత కీలకంగా మారింది.

● క్రాస్ ఓటింగ్‌పై సర్వత్రా చర్చలు

పార్లమెంట్ ఎన్నికలు జరిగినతర్వాత క్రాస్ ఓటింగ్‌పై సర్వత్రాచర్చలు జరుగుతున్నాయి. ఒకపార్టీలో ఉంటూ తమకుఅనుకూల ంగా ఉన్న ఎంపీ అభ్యర్థులకే ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు క్రాస్ ఓటింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. క్రాస్ ఓటింగ్ ఏపార్టీకి విజయం తెచ్చిపెడుతుందో ఫలితాల వచ్చేవరకు వేచిచూడాల్సిందే.

● బెట్టింగ్ రాయుళ్లపై చర్యలు ఉండేనా?

పార్లమెంట్ ఎన్నికల ఫలితాల ముందు బెట్టింగ్‌రాయుళ్లు తమ జోరును పెంచినట్లు తెలుస్తోంది. తాము అనుకున్న అభ్యర్థి గెలుస్తాడని పందెం కాస్తున్నట్లు సమాచారం. కానీ ఈ పందెంలో సామాన్య ప్రజలు చతికిలబడుతున్నారు. అప్పులు చేసి మరీ పందెం కాస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. జహీరబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ , బీజేపీ , కాంగ్రెస్ నాయకులు తమ పార్టీకి చెందిన అభ్యర్థే గెలుస్తాడంటూ ప్రధాన పార్టీల నాయకులు ఒకరికొకరు ఛాలెంజ్‌లు విసురుకోవడంతో పాటు బెట్టింగ్‌కు పాల్పడుతన్నట్లు సమాచారం.బెట్టింగ్‌లకు పాల్పడటం వల్ల ఇళ్లు గుల్ల చేసుకున్న వారు కోకొల్లలు. అలాంటి పందెం ఉచ్చులో సామాన్యుడు పడకుండా బెట్టింగ్ రాయుళ్లపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పాఠశాల బస్సులు ఆర్టీఏ నియమ,నిబంధనలు పాటించాలి



బోధన్‌లో బస్సులను తనిఖీ చేస్తున్న దృశ్యం

బోధన్‌రూరల్,జూన్1: ఆంధ్రజ్యోతి దినపత్రికలో శనివారం ప్రచురితమైన స్కూల్ బస్సులతో భద్రం అనే కథనానికి అధికారులు స్పందించారు.ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం అప్రమత్తమైన ప్రైవేటు పాఠశాలల బస్సులను ఫిట్‌నెస్ కోసం బస్సులను కార్యాలయాలకు తీసుకురావాని ఆదేశించింది. బస్సులను పరిశీలించాకే ఫిట్‌నెస్ సర్టిఫికెట్ అందజేస్తామన్నారు. కార్యాలయాలకు రాని బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ ఇచ్చే ప్రసక్తే లేదన్నారు. ప్రతి బస్సులో ఒక అత్యవసర ద్వారం కల్పించాలి. బస్సు పుట్ బోర్డుపై మొదటి మెట్టు భూమి నుండి 325ఎంఎం ఎత్తును మించి రాదు. బస్సులో విద్యార్థులు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు వీలుగా బస్సు ముందరి మెట్లకు సమానంగా రైలింగ్ ఏర్పాటు చేయాలన్నారు. యాజమాన్యం, పేరెంట్స్ కమిటీ సమన్వయంతో బస్సు బయల్దేరు స్థలం నుండి గమ్యస్థానం వరకు ప్రతి రోజు తమవంతు వారిగా ఒక టీచర్, పేరెంట్ బస్సులో ప్రయాణించేలా చూడాలన్నారు. బస్సు వెనుక భాగంలో కూర్చుని విద్యార్థుల సంరక్షణను చూడాల్సి ఉంటుంది. విద్యార్థులు బస్సు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు బస్సు అటెండర్ బస్సు దగ్గరగా నిలబడి విద్యార్థులు బస్సు నుండి సురక్షితంగా దిగేలా చూడాలన్నారు. బోధన్ డివిజన్‌లోని అన్ని ప్రైవేట్ పాఠశాలల బస్సులు తప్పనిసరిగా ఫిట్‌నెట్ కోసం బోధన్ ఆర్టీఏ కార్యాలయానికి తీసుకురావాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని సౌకర్యాలు ఉన్న బస్సులకు ఫిట్‌నెస్ సర్టిఫికేట్‌లు జారీ చేయబడతాయన్నారు. ఫిట్‌నెస్ లేని వాహనాలు తిరిగితే బస్సులు సీజ్ చేస్తామన్నారు. లు పాఠశాల బస్సులు ఆర్టీఏ నియమ, నిబంధనలు తప్పనిసరి పాటిచాలని బోధన్ ఎంవీఐ శ్రీనివాస్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్టీఏ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కప్పల వాగు నుంచి ఇసుక అక్రమ రవాణా



పోలీస్‌స్టేషన్‌లో సీజ్ చేసిన ఇసుక ట్రాక్టర్‌లు

భీమ్‌గల్‌రూరల్,జూన్1:మండలంలోని బెజ్జోర గ్రామశివారులోని కప్పాలవాగు నుంచి సుమారు 15రోజుల నుంచి అధికార కాంగ్రెస్ పార్టీ నేతలే ఇసుక మాఫియా అవతరమెత్తి అక్రమ ఇసుక రవాణాకు తెరలేపారు. ప్రభు త్వ ఆదాయానికి గండి కొడుతూ లక్షల్లో సంపాదిస్తున్నారు. రాత్రిళ్లు కప్పాల వాగు నుంచి ఏటువంటి అనుమతులు లేకుండా యధేచ్ఛగా జేసీబీ సహ యంతో ఇసుకను గట్టుకు చేరుస్తూ టిప్పర్‌ల ద్వారా ఆర్మూర్, కామారెడ్డి, తదితర ట్రాక్టర్‌లకు యధేచ్ఛగా ఇసుకను తరలిస్తున్నారు. అక్రమ ఇసుక రవాణాపై నిల్వ పెట్టిన తహసీల్దార్ శ్రీలత పోలీసుల సహకారంతో శుక్రవా రం అర్ధరాత్రి బెజ్జోర గ్రామ శివారులోని కప్పాలవాగు నుంచి అక్రమంగా తరలిస్తున్న ఎనిమిది ఇసుక ట్రాక్టర్‌లను పట్టుకున్న ఎనిమిది ఇసుక ట్రా క్టర్‌లను ఎస్సై హరిబాబు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

చేపూర్‌లో పూర్వవిద్యార్థుల సమ్మేళనం



చేపూర్‌లో ఆత్మీయ సమ్మేళనం పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులు

ఆర్మూర్‌రూరల్, జూన్1: ఆర్మూర్ మండలం చేపూర్ గ్రామంలో శనివారం పూర్వవిద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. చేపూర్‌లోని ఉన్నత పాఠశాలకు చెందిన 2001-02 విద్యాసంవత్సరంలో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 22ఏళ్ల తర్వాత కలుసుకున్న వారు ఒకరినొకరు యోగక్షేమాలు అడిగితెలుసుకున్నారు. ఈసందర్భంగా తమకు విద్యను బోధించిన అప్పటి గురువులు రాంకిషన్‌రావు, మట్ట గంగాధర్, రాజేశ్వర్‌రెడ్డి, బి.గంగారాంలను విద్యార్థులు సన్మానించారు.తమబ్యాచ్‌లో ఉద్యోగాలు సాధించిన చైతన్యశాంతి, సురేష్, శ్రీకాంత్,లను తోటి విద్యార్థులు సన్మానించారు.ఈకార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొ న్నారు.

పాఠశాలల్లో నాణ్యత పనులు చేయించాలి

● స్పెషల్ ఆఫీసర్ యోహాన్

డిచ్‌పల్లి,జూన్ 1: మండలంలోని అన్ని గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై పనులు నాణ్యతతో జరిగేలా చూడాలని మండల ప్రత్యేకాధికారి యోహాన్ సూచించారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రవీందర్‌తో కలిసి యోహాన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన పనులు చేయించి విద్యార్థులకు ఉపయోగపడే పను లు చేయిచాలని సూచించారు. తరగతి గదుల్లో విద్యుత్ కనెక్షన్ మంచి నీటి వసతి, కార్యక్రమాలను ఈ నెల 12లోగా పూర్తి అయ్యేలా కాంట్రాక్టర్‌లు చర్యలు తీసుకోవాలని కార్యదర్శులకు సూచించారు. పనులను కార్యదర్శులు, వీవోలు ఎప్పటికప్పుడు పరిశీలన జరపాలని, ఎంఈవో రాజగంగారాం కు తెలిపారు.ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, కాంట్రాక్టర్‌లు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ట్రాలీ కింద పడి బాలిక మృతి



మృతి చెందిన బాలిక కల్పిత

భీమ్‌గల్‌రూరల్, జూన్1: భీమ్‌గల్ మండలంలోని పురాణిపేట్ గ్రామంలో విషాదం నెలకొంది. నిలిపి ఉన్న ట్రాక్టర్ కింద పడి బాలిక మృతి చెందింది. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం పురాణిపేట్ గ్రామానికి చెందిన బ్రహ్మారౌతు సంతోష్ ఎరువులు నింపేందుకు ట్రాక్టర్‌ను తన ఇంటి వద్ద నిలిపి ఉంచాడు. పెద్ద కూతురు కల్పిత(10) ఎరువులు నింపేందుకు నిలిపి ఉంచిన ట్రాక్టర్‌పైకి ఎక్కి ఆడుకుంటున్న క్రమంలో ఒక్కసారి ట్రాక్టర్ ముందుకు కదిలింది. భయపడిన బాలిక ట్రాక్టర్‌పై నుంచి కిందికి దూకడంతో కదులుతున్న ట్రాక్టర్ వెనుక భాగం టైర్ల కింద పడి అక్కడికక్కడే మృతి చెందింది. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చినట్లు ఎస్సై హరిబాబు తెలిపారు. బాలిక మృతితో గ్రామంలో విషాదచాయలు నెలకొన్నాయి.

వరదకాలువలో పడి యువకుడి ఆత్మహత్య



మృతుడు సుధాకర్(34)

మోర్తాడ్, జూన్1: మండలంలోని ఎన్‌టీఆర్ కాలనీకి చెందిన కూరగాయల సుధాకర్(34) అనే యువకుడు వరదకాలువలో పడి ఆత్మహత్య చేసుకున్నాడని ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు. మృతుడు కొంత కా లంగా తాగుడికి బానిసై మానసిక స్థితి బాగులేక శుక్రవారం రాత్రి ఇంటి నుంచి నుంచి వెళ్లిపోయి మోర్తాడ్ గ్రామ శివారులో వరద కెనాల్ నీటిలో పడి చనిపోయాడని ఎస్సై తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టు మా ర్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామ ని, కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్టు ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.



శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీవో

మహిళా సంఘాలకు ఆర్థిక వనరులు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

గాంధారి, జూన్ 1: మహిళా సంఘాలకు ఆర్థిక వనరులు అందించడమే ప్రభుత్వ లక్ష్యంగా ఎంచుకుందని మండల అభివృద్ధి అధికారి రాజేశ్వర్ అన్నారు. శనివారం జువ్వాడి గ్రామ సంఘం భవనంలో మహిళ శక్తి కుట్టు శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇటీవల మహిళా సంఘాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుందని ప్రకటించిన నేపథ్యంలో పాఠశాలల ఏకరూప దుస్తులను తయారు చేయడానికి మహిళా సంఘాలకు అప్పగించడం జరిగిందని తెలిపారు. అందులో భాగంగానే ప్రతీ ఒక్క మహిళ కుట్టు శిక్షణతో ఉపాధి పొందాలని సూచించారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరు ఉపయోగించుకుని ఆర్థికంగా అభివృద్ధి పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం గంగారాజు, గ్రామ సంఘం అధ్యక్షురాలు బాలవ్వ, సీసీ భూమయ్య, వీఓఏ, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

1580 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు తరలించాం

- జిల్లా అదనపు కలెక్టర్ చంద్రమోహన్

కామారెడ్డి టౌన్, జూన్ 1: జిల్లాలోని 14 కొనుగోలు కేంద్రాల ద్వారా శుక్రవారం 66 లారీల్లో 1580 మెట్రిక్ టన్నుల ధాన్యం మిల్లులకు తరలించామని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రమోహన్ తెలిపారు. ప్రస్తుత యాసంగి కొనుగోళ్లకు సంబంధించి రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేయుటకు గత మార్చి 26న ప్రాథమిక సహకార సంఘాల ద్వారా 327, ఐకేపీ ద్వారా 23 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. 336 కేంద్రాల్లో కొనుగోళ్లు పూర్తయ్యాయని మరో 14 కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 54,353 మంది రైతుల నుంచి 3,12,492 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామన్నారు. 98 శాతం ట్యాబ్ ఎంట్రీ పూర్తిచేసి 645 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేశామని చంద్రమోహన్ తెలిపారు.



ఎక్సైజ్ సీఐకి వినతి పత్రాన్ని అందజేస్తున్న దృశ్యం

స్టాక్‌ని పరిశీలించిన తరువాతనే సరఫరా చేయాలి

ఎల్లారెడ్డి, జూన్ 1 : డిపో నుంచి పంపిణీ చేసే స్టాక్‌ను పరిశీలించిన తరువాతనే మాకు సరఫరా చేయాలని ఎల్లారెడ్డి ఎక్సైజ్ సీఐకి శనివారం సంగీత అండ్ బార్ రెస్టారెంట్ లైసెన్స్ దారుడు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శుక్రవారం బార్‌కు వచ్చిన కస్టమర్లకు కింగ్ ఫిషర్ బీర్లు చెత్త లాంటి ఒక రకమైన నల్లటి పదార్థాం వచ్చిందని దాన్ని గుర్తించి కస్టమర్లు పోలీసులకు ఫిర్యాదు చేశారని అదే విధంగా కస్టమర్లు అసంతృప్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు.

త్రిలింగేశ్వర ఆలయంలో ఇన్‌చార్జి ఎంపీపీ ప్రత్యేక పూజలు

నాగిరెడ్డిపేట, జూన్ 1: మండలంలోని తాండూర్ గ్రామంలో గల అతి పురాతనమైన, ఎంతో ప్రసిద్ధి చెందిన త్రిలింగేశ్వర ఆలయంలో శనివారం నాగిరెడ్డిపేట ఇన్‌చార్జి ఎంపీపీ టేకులపల్లి వినీత ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం ఆమె ఇన్‌చార్జి ఎంపీపీగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో శనివారం ఆమె స్థానిక జడ్పీటీసీ మనోహర్‌రెడ్డితో కలిసి మొట్టమొదటగా త్రిలింగేశ్వర ఆలయానికి వెళ్లి, స్వామి వారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటిస్తానని, గ్రామాల్లోని ప్రధాన ప్రజా సమస్యలను గుర్తించి వాటిని ప్రభుత్వం దృష్టికి, జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఆలయ నూతన ఎంపీపీకి ఆలయ కమిటీ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు దత్తు, బీఆర్ఎస్ నాయకులు దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో యువకులు ఉత్సాహంగా పాల్గొనాలి

తాడ్వాయి, జూన్ 1: క్రీడల్లో యువకులు ఉత్సహంగా పాల్గొనాలని తాడ్వాయి ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన వేసవి కాల వాలీబాల్ క్రీడల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యువకులు క్రీడల్లో పాల్గొంటేనే మానసికంగా ఉల్లాసంగా ఉంటారని తెలిపారు. క్రీడాకారులు గ్రామీణస్థాయిలోనే కాకుండా జిల్లా, రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకురావాలని సూచించారు. మే 1 నుండి 31 వరకు క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాలీబాల్ సీనియర్ క్రీడాకారులు స్వామి, సంతోష్, అరవింద్, వినీత్, నవీన్, రాజేష్, గ్రామపెద్దలు సంజీవులు, శ్యాంరావు, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

దోమకొండ, జూన్ 1: మండలంలోని ముత్యంపేట గ్రామానికి చెందిన బండారి భూదేవి అనారోగ్య సమస్యతో ఆసుపత్రితో చికిత్స పొందుతోంది. ఆమెకు శనివారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ సహకారంతో రూ. 2 లక్షల 10 వేలు సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆమె కుటుంబ సభ్యులకు అందజేసినట్లు కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ తెలిపారు.

లైసెన్స్ ఉన్న దుకాణాల్లోనే విత్తనాలు కొనుగోలు చేయాలి

ఎల్లారెడ్డి: విత్తనాలు కొనే ముందు రైతులు లైసెన్స్ ఉన్న దుకాణదారుల వద్దనే కొనుగోలు చేయాలని వ్యవసాయ విస్తీర్ణ అధికారి రాజాగౌడ్ అన్నారు. శనివారం కళ్యాణి గ్రామంలోని రైతులకు విత్తనాల కొనుగోలుపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఇచ్చిన లైసెన్స్ ఉన్న డీలర్ ద్వారానే విత్తనాలు కొనుగోలు చేయాలని అన్నారు. ప్రైవేట్ కంపెనీ వాళ్ల గ్రామాల్లోకి వచ్చి విత్తనాలు అమ్మితే తీసుకోకూడదని, రైతులు విత్తనాలు కొన్నప్పుడు తప్పకుండా రషీదు తీసుకోవాలని విత్తనాలు కొనే ముందు వ్యవసాయ అధికారి కాని శాస్త్రవేత్తల సలహాలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటాం

గాంధారి: నకిలీ విత్తనాలు అమ్మితే డీలర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఆంజనేయులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఫర్టిలైజర్స్, ఎరువుల దుకాణాలను వ్యవసాయ అధికారులతో కలిసి తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ప్రతీ దుకాణంలోని గోదాముల్లో తనిఖీలు చేపట్టి ఏ విత్తనాలు ఎన్నెన్ని ఉన్నాయని ఆరా తీశారు. రైతులకు మోసం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు, ఎరువులకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని తెల్ల చిట్టీలపై రాసి ఇస్తే కుదరదని తప్పనిసరిగా బిల్లు బుక్‌పైనే రాసి ఇవ్వాలని సూచించారు. నకిలీ విత్తనాలు అమ్మిన ఎక్కువ ధరకు విక్రయించిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో నరేష్ తదితరులు పాల్గొన్నారు.



గాంధారిలో విత్తన దుకాణంలో రికార్డులను పరిశీలిస్తున్న ఎస్ఐ

మద్నూర్: నాణ్యత లోపించిన విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవని ఉమ్మడి మద్నూర్ మండల వ్యవసాయ అధికారి రాజు హెచ్చరించారు. శనివారం మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలతో పాటు మేనూర్, పెద్దఎక్లార గ్రామాల్లోని విత్తనాల దుకాణాలను వ్యవసాయ అధికారి రాజు, మద్నూర్ ఎస్ఐతో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు ఇవ్వాలని కొనుగోలు చేసిన విత్తనాలకు బిల్లులు ఇవ్వాలని, యజమానులకు సూచించారు. దుకాణాల్లో రిజిష్టర్‌లను పరిశీలించి సరుకు ఎక్కడి నుంచి తీసుకువచ్చారు. వారి వివరాలను తెలుసుకున్నారు. విత్తనాలు కొనుగోలు చేయడానికి వచ్చిన రైతులతో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ లూజ్ విత్తనాలు తీసుకోరాదని, విత్తనాల బ్యాగు పైన ధర పరిశీలించాలని సూచించారు. అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు మీ దృష్టికి వచ్చినట్లయితే వ్యవసాయ అధికారులతో సంప్రదించాలని కోరారు.

ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మోసం చేసిన ముగ్గురి అరెస్ట్



ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసిన పోలీసులు

కామారెడ్డి టౌన్, జూన్ 1: కామారెడ్డి పట్టణంలోని ఎన్‌జీవోస్ కాలనీలో దేవీ హాస్పిటల్ ఎదురుగా ఒక భవనంలో డెక్కన్ అబ్రాడ్ ఎడ్యుకేషనల్ కన్సల్టెన్సీని ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని మోసం చేసిన ముగ్గురిని అరెస్ట్ చేశామని సీఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. ఆర్మూరుకి చెందిన మీసాల కిరణ్, గుజ్జుల విజయ్, హైదరాబాద్‌కు చెందిన మహ్మద్‌అలీ అనే ముగ్గురు కలిసి ఒక సంస్థలను ప్రారంభించి ఆ సంస్థ ద్వారా ఇజ్రాయిల్ దేశంలో ఉపాధి అవకాశాలు ఉన్నాయని, తక్కువ ఖర్చుతో అక్కడికి పంపిస్తామని నమ్మబలికి దాదాపు 50 నుంచి 60 మంది వద్ద 15 నుంచి 17లక్షల వరకు వసూలు చేశారని తెలిపారు. ఏ ఒక్కరిని కూడా ఇజ్రాయిల్‌కు పంపించకుండా మోసం చేసి సంస్థను మూసివేశారని తెలిపారు. గతనెల 15న ఫిర్యాదు రాగా కేసు నమోదు చేసి రెండు టీమ్‌ల ద్వారా దర్యాప్తు చేపడుతుండగా శనివారం రెండు కార్లలో వాళ్ల కార్యాలయానికి రాగా వారిని పట్టుకుని రెండు కార్లను, ఒక ల్యాప్‌టాప్, ఒక కంప్యూటర్, ఫోన్లను ఇతర రికార్డులను స్వాధీనపరుచుకోవడం జరిగిందని తెలిపారు. అంతేకాక మీసాల కిరణ్ అనే వ్యక్తి అతని పేరును క్రాంతి కుమార్‌గా ఆధార్‌కార్డు నందు మార్చుకుని ఊరుపేరు మొదలగు వివరాలను మార్చివేశాడని తెలిపారు. ఒక గుర్తుతెలియని వ్యక్తి పేరుమీద బ్యాంక్ నందు అకౌంట్ ఓపెన్‌చేసి ఆ అకౌంట్‌లో బాధితుల నుంచి డబ్బులు వేయించుకున్నారని తెలిసిందని వివరించారు. ఈ ముగ్గురిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచామని సీఐ తెలిపారు.

విచారణ చేపట్టిన ఎల్‌సీసీ కమిటీ

కామారెడ్డిటౌన్, జూన్ 1: కామారెడ్డి వైద్యఆరోగ్యశాఖాధికారి లక్ష్మణ్ సింగ్‌తో పాటు సూపరిటెండేంట్ శ్రీనునాయక్‌పై వచ్చిన లైంగిక ఆరోపణలపై శనివారం ఎల్‌సీసీ (లోకల్ కంప్లెంట్‌కమిటి) జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో కన్వీనర్ నిఖిత, డీడబ్ల్యూవో బావయ్య, మరికొంత మంది అధికారుల ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు.ఈ విచారణకు ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారితో పాటు ఫిర్యాదు చేసిన మహిళ మెడికల్ ఆఫీసర్‌లు హాజరయ్యారు. అయితే ఈ కమిటి ఇదివరకే ఈ విచారణ చేపట్టాల్సి ఉండగా కొద్దిమేర ఆలస్యం చోటుచేసుకున్నట్లు తెలుస్తుంది. ఈ కమిటి ఇచ్చే నివేదిక ప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉండగా ఆలోపు మెడికల్ ఆఫీసర్‌లు రాష్ట్ర అధికారుల దృష్టికి ఈ లైంగిక వేధింపులవిషయం తీసుకుపోవడంతో పాటు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదుచేయడంతో రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినాజడ్ చోంగ్తు కలెక్టర్, ఎస్పీ ఇచ్చిన సమాచారం ఆధారంగా ఇద్దరు ఉద్యోగులపై సస్పెండ్ చేసినట్లు సమాచారం. అయితే ప్రస్తుతం విచారణ కమిటి ముందు మెడికల్ ఆఫీసర్‌లు ఇచ్చిన సమాచారం ప్రకారం కమిటి సైతం నివేదిక అందించడంతో పాటు తదుపరి చర్యలు ఉండనున్నాయని తెలుస్తుంది.

వానాకాలం వరి నాట్లకు నిజాంసాగర్‌లో సరిపడా నీళ్లు



నిజాంసాగర్ ప్రాజెక్టులో ప్రస్తుత నీటి మట్టం

నిజాంసాగర్, జూన్ 1: ఈ యేడాది నిజాంసాగర్ ఆయకట్టు కింద నిజాంసాగర్‌లో సరిపడా నీళ్లున్నాయి. ఉభయ జిల్లాల్లో ఈ యేడాది వర్షాకాలంలో వరినారు మళ్లు వేసుకోవడమే కాకుండా వరి నాట్లు వేసుకోవడానికి ప్రాజెక్టులో 5 టీఎంసీల నీటి నిల్వలుండటంతో రైతుల ఆశలు చిగురిస్తున్నాయి. ప్రతి యేడాది వర్షాకాలంలో ప్రాజెక్టు కిందట ఒక లక్షా 35 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు నీటి పారుదల శాఖ ప్రణాళిక సిద్ధం చేస్తుంటారు. గత యేడాది వర్షాకాలం యాసంగిలో నిజాంసాగర్ నుంచి ఆయకట్టుకు పుష్కలంగా నీరందించారు. గతంలో లక్ష్యానికి మించినీటిని విడుదల చేయడంతో లక్షా 25 వేల ఎకరాల్లో వరి పైర్లు వేసి సిరులు పండించుకున్నారు.యాసంగిలో ఆయకట్టు కిందవేసిన వరి పైరు అధిక దిగుబడి రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల్లోగా వర్షాకాలంప్రారంభం కానున్నందున వర్షాకాలంపై ఆయకట్టు రైతులు మరింత ఆశలు పెట్టుకున్నారు. 1405 అడుగులకు గాను 1391.70 అడుగుల నీటి సామర్థ్యం కలిగి, 4.825 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఈ యేడాది వర్షాకాలం కురిసే వర్షాలకు వరద నీరు మరింత వచ్చి చేరితే ఆయకట్టు కింద పూర్తిస్థాయిన సాగునీరు అంది సిరులు పండనున్నాయి. ఇప్పటికే రైతులు వర్షాకాలం సాగు కోసం సమాయత్తం అవుతున్నారు. గత 15 ఏండ్లుగా నిజాంసాగర్ ప్రాజెక్టులో వర్షాకాలం, యాసంగిలో పుష్కలంగా నీరు ఉండటంతో వరి పైర్లు పండించుకుని ఉభయ జిల్లాల ధాన్యాగారంగా కీర్తిని చాటు కుంటున్నాయి.

మూల మలుపుల వద్ద సూచికలను ఏర్పాటు చేయాలి

పెద్ద కొడప్‌గల్, జూన్ 1: మండలంలోని అంజనీ గ్రామం నుంచి శివాపూర్ వెల్లే రహదారిలో మూల మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయని, ప్రమాదకరంగా ఉన్న మూలమలుపుల వద్ద సూచికలు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు. ముఖ్యంగా అంజనీ గ్రామం నుండి శివాపూర్ గ్రామానికి వెల్లే రహదారిపై పలు చోట్ల ప్రమాదకరంగా మూలమలుపులు ఉన్నాయని వాహనదారులు దగ్గరికి వేల్లేంత వరకు ముందు నుంచి ఎవరూ వస్తున్నారో తెలియని పరిస్థితి ఏర్పడిందని, దీంతో వాహనదారులు ప్రమాదాలబారిన పడిన సంఘటనలు ఉన్నాయని వాహనదారులు తెలిపారు. ఈ రహదారి గుండా ప్రతి రోజు వందల సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తుంటాయని అనుకోకుండా ప్రమాదం జరిగితే పరిస్థితి ఏంటని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ రహదారి మూలమలుపులతో ప్రమాదకరంగా ఉండటంతో పాటు, కంకర ఏర్పడి ప్రయాణానికి ఇబ్బందిగా మారిందని ప్రయాణికులు వాపోతున్నారు. అధికారులు ఇకనైనా స్పందించి ప్రమాదకరంగా మారిన మూలమలుపుల వద్ద సూచికలు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.



అంజనీ గ్రామ శివారులో ప్రమాదకరంగా ఉన్న మూల మలుపు



కాచాపూర్ పాఠశాలలో పనులు నిర్వహిస్తున్న దృశ్యం

అమ్మ ఆదర్శ పాఠశాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

భిక్కనూరు, జూన్ 1: అమ్మ ఆదర్శ పాఠశాలల్లో జరుగుతున్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ సూచించారు. శనివారం మండలంలోని ఆయాగ్రామాల్లో కొనసాగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పనులను నాణ్యతతో చేపట్టడమే కాకుండా గడవు సమయంలోపు పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గుట్కాలు విక్రయిస్తున్న వారిపై కేసు నమోదు

భిక్కనూరు, జూన్ 1: ప్రభుత్వం నిషేధించిన గుట్కాలను విక్రయిస్తున్న ముగ్గురుపై కేసు నమోదు చేసి నిషేధిత గుట్కాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని భిక్కనూరు ఎస్సై సాయికుమార్ శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని జంగంపల్లిలో కిరాణదుకాణాలు, హోటళ్లలో తనిఖీలు నిర్వహించగా గ్రామానికి చెందిన కల్వకుంట్ల వెంకటేష్, కుమ్మరి వెంకట్‌రాజు కిరాణాల్లో, బీటీఎస్ చౌరస్తాలో ఉన్న దోమకొండకు చెందిన మందుల రాజ్‌కుమార్ కిరాణ దుకాణంలో గుట్కాలను స్వాధీనం చేసుకుని వారిపై కేసులు నమోదు చేశామన్నారు. మండలంలో ఎవరైనా గుట్కాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

భక్తి శ్రద్ధలతో హనుమాన్ జయంతి

మద్నూర్, జూన్ 1 : మద్నూర్ మండలం సలాబత్‌పూర్ ఆంజనేయ స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయ స్వామి జన్మోత్సవాన్ని పురస్కరించుకుని మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి భక్తులు ఆలయానికి తరలివచ్చారు. ఆలయంలో జన్మోత్సవాన్ని పురస్కరించుకుని అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు సత్యనారాయణ వ్రతాలను నిర్వహించారు. ప్రతి శనివారం ఆలయానికి ఆయా రాష్ట్రాల నుంచి భక్తులు దర్శనానికి వస్తుంటారు. ప్రత్యేకంగా శనివారం ఆంజనేయ స్వామి జన్మోత్సవం సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.



కరెంట్ షాక్‌తో మృతి చెందిన గేదె

కరెంట్‌షాక్‌తో గేదె మృతి

సదాశివనగర్, జూన్ 1: మండలంలోని కుప్రియల్ గ్రామానికి చెందిన ఏలేటి రాజిరెడ్డి పాడిగేదె కరెంట్ షాక్‌తో మృతి చెందింది. మేత కోసం పొలం వద్దకు గేదెను తీసుకువెళ్లగా అక్కడే తెగి పడిపోయిన కరెంటు వైర్ తగిలి మృతి చెందినట్లు బాధితుడు తెలిపాడు. తన జీవనాధారమైన పాడిగేదె మృతి చెందడంతో కన్నీరు మున్నీరుగా విలపించి విద్యుత్ అధికారులు తనకు నష్టపరిహారం అందేలా చూడాలని కోరాడు.



నాగిరెడ్డిపేట బస్టాండ్‌ను పరిశీలిస్తున్న జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి

నాగిరెడ్డిపేటకు బస్టాండ్‌ను మంజూరు చేయాలి

- జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి

నాగిరెడ్డిపేట, జూన్ 1: నాగిరెడ్డిపేట మండల కేంద్రంలో ఉన్న బస్టాండ్ శిథిలావస్థకు చేరినందున ఈ బస్టాండ్‌ను వెంటనే తొలగించి దీని స్థానంలో నూతన బస్టాండ్‌ను మంజూరు చేసి నిర్మించాలని స్థానిక జడ్పీటీసీ మనోహర్‌రెడ్డి కోరారు. ఆయన శనివారం మండల కేంద్రంలోని శిథిలావస్థకు చేరి, భారీ వర్షాలకు కూలడానికి సిద్ధంగా ఉన్న బస్టాండ్‌ను పరిశీలించారు. బస్టాండ్‌పై కప్పు పెచ్చులూడుతుండటంతో, ఎప్పుడేం ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు ఈ బస్టాండ్‌లోనికి వెళ్లడం లేదన్నారు. బస్సుల కోసం గంటల తరబడి ప్రయాణికులు మండుటెండల్లో రోడ్డుపైన నిలిచి ఉండాల్సిన దుస్థితి ఉందన్నారు. బస్టాండ్ ప్రాంతంలో ప్రయాణికులకు ఎలాంటి కనీస సౌకర్యాల గురించి ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ఆర్టీసీ అధికారుల తీరుపై ఆయన మండిపడ్డారు. మండల కేంద్రంలో నూతన బస్టాండ్ మంజూరు కోసం బాన్సువాడ డిపో మేనేజర్‌తో, నిజామాబాద్ రీజినల్ మేనేజర్‌తో సంప్రదిస్తానని, నూతన బస్టాండ్ నిర్మాణం కోసం నిధుల మంజూరీకి కృషి చేస్తానన్నారు.



దోమకొండలోని కిరాణ దుకాణంలో తనిఖీ చేస్తున ఎస్సై

గుట్కా విక్రయిస్తున్న వారిపై కేసు నమోదు

దోమకొండ, జూన్ 1: మండలంలోని అంచనూర్, దోమకొండ గ్రామాల్లోని కిరాణ దుకాణాల్లో శనివారం ఎస్సై గణేష్ తనిఖీలు నిర్వహించారు. గుట్కా ప్యాకెట్లను అమ్ముతున్న వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఎవరైన గుట్కా ప్యాకెట్లను విక్రయిస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

బైక్‌ను ఢీకొన్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు

- యువకుడి మృతి, మరో యువకుడికి గాయాలు

కామారెడ్డి టౌన్, జూన్ 1: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తా వద్ద ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బైక్‌పై వెళ్తున్న ఇద్దరు యువకులను ఢీకొనడంతో ఒక యువకుడు మృతి చెందగా మరో యువకుడు గాయాలపాలైనట్లు పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో చిన్నమల్లారెడ్డి గ్రామానికి చెందిన కృష్ణాజీగారి రాకేష్‌రావు(26), కృష్ణాజీవాడి గ్రామానికి చెందిన చాకలి రాకేష్‌లు బైక్‌పై కామారెడ్డికి వచ్చి తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో నిజాంసాగర్ చౌరస్తా వద్దకు చేరుకోగానే వారి వెనకాలే వస్తున్న ట్రావెల్స్ బస్సు డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తతో నడుపుతూ వచ్చి బైక్‌ను ఢీకొట్టాడు. దీంతో బైక్ వెనకాల కూర్చున్న రాకేష్‌రావు తీవ్రంగా గాయపడడంతో పాటు పరిస్థితి సీరియస్‌గా ఉండడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించడంతో మార్గమధ్యలోనే మృతి చెందాడని తెలిపారు. అదేవిధంగా చాకలి రాకేష్ సైతం గాయపడగా ఆయన చికిత్స పొందుతున్నాడని వివరించారు. మృతుడి భార్య సుస్మిత ఇచ్చిన ఫిర్యాదు మేరకు బస్సు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.



ఆవులను పట్టుకున్న దృశ్యం

అక్రమంగా తరలిస్తున్న గోవుల పట్టివేత

భిక్కనూరు, జూన్ 1: అక్రమంగా డీసీఎం వాహనంలో గోవులను తరలిస్తుండగా భజరంగ్‌దళ్ సభ్యులు పట్టుకుని పోలీసులకు అప్పగించిన సంఘటన భిక్కనూరు మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు, భగరంగ్‌దళ్ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం అర్ధరాత్రి కన్యాకుమారి నుంచి బెంగుళూరుకు డీసీఎం వాహనంలో ఐదు గోవులు, నాలుగు దూడలను ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా తరలిస్తుండగా భిక్కనూరు టోల్‌గేట్ సమీపంలో భిక్కనూరు భజరంగ్‌దళ్ సభ్యులు వాహనాన్ని అడ్డుకుని పోలీసులకు సమాచారం అందజేశారు. వెంటనే చేరుకున్న పోలీసులు వాహన డ్రైవర్‌ను గోవులకు సంబంధించిన వివరాలు అడగగా ఎలాంటి సమాదానం చెప్పలేదని, వీటికి సంబంధించిన ఎలాంటి పత్రాలు లేకపోవడంతో కేసు నమోదు చేసుకుని మండలంలోని జంగంపల్లిలోని గోశాలకు గోవులను, దూడలను తరలించడం జరిగిందని ఎస్సై సాయికుమార్ తెలిపారు.

చికెన్ ధరలు



రకం		లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	100	160	180
వెన్‌కాబ్(కిలో)	:	100	180	210

